తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
శనివారం । ఏప్రిల్ । 27 । 2024


# వైసిపి అరాచక పాలనకు చరమ గీతం పాడండి- కోట్ల





**బేతంచర్ల, ఏప్రిల్ 26 (పీపుల్స్ మోటివేషన్):-**

బేతంచర్ల మండల పరిధిలోని అంబాపురం గ్రామంలో ఎన్నికలలో వైసిపి అరాచక పాలనకు చర్మ గీతం పాడండి అని డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, అన్నారు శుక్రవారం అంబాపురం, కొమ్మూరి కొట్టాల, హెచ్ కొట్టాల, గ్రామాలలో టిడిపి మండల కన్వీనర్ ఎల్ల నాగయ్య,పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మీ ,సర్పంచ్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు ఘన స్వాతంత్రం పలికి గజమాలవేసి సత్కరించారు ప్రచారంలో భాగంగా ప్రజలకు అభివాదం చేస్తూ తెలుగుదేశం పార్టీని గెలిపించాలని అన్నారు ఇంటింటికి వెళ్లి చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను తెలియజేస్తూ మే నెల13 జరిగే ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి, కోట్ల గిరిధర్ రెడ్డి,భీమేశ్వర్ రెడ్డి,జాక్రిల బేగ్, బుక్కాపురం సర్పంచ్ నాగరాజు,రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి రవీందర్ నాయక్,రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కార్యదర్శి మేకల నాగరాజ్,రూబెన్,మోహన్ గౌడ్, సురేంద్ర నాథ్ రెడ్డి,చంద్రశేఖర్ యాదవ్,గుమ్మ రాముడు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి శబరి కి రాయలసీమ స్టీరింగ్ కమిటీ మద్దతు



**నంద్యాల, ఏప్రిల్ 26 (పీపుల్స్ మోటివేషన్) :**

రాయలసీమకు నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఉద్యమిస్తున్న, రాయలసీమ కరువుకు శాశ్వత నివారణకు కృషి చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమ రూపంలో తెలుపుతున్న రాయలసీమ స్టీరింగ్ కమిటీ నంద్యాల టీడీపీ లోక్ సభ అభ్యర్థి డాక్టర్. బైరెడ్డి శబరి కి మద్దతు తెలిపారు. శుక్రవారం నంద్యాల టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్. బైరెడ్డి శబరి ఎన్నికల కార్యాలయంలో కడప జిల్లా నాయకులు రామ్మోహన్ రెడ్డి, చిత్తూరు జిల్లా నాయకులు పోతూరి శ్రీకాంత్ నాయుడు, కర్నూలు జిల్లా నాయకులు నరసింహ, రమేష్ తదితర రాయలసీమ స్టీరింగ్ కమిటీ నాయకులు బైరెడ్డి శబరిని కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రంగాల్లో వెనుకబడ్డ రాయలసీమ అభివృద్ధికి రాయలసీమ ప్రజా ప్రతినిధులు పాటుపడాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయలసీమకు ప్రతేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పార్టీలకు అతీతంగా రాయలసీమ అభ్యున్నతికి ఎంపీ, ఎమ్మెల్యే లు పాటుపడాలని వారు కోరారు. నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్.బైరెడ్డి శబరి గెలుపుకోసం పనిచేస్తామని వారు వివరించారు.

## క్రిస్టియన్ మతస్తుల వాహనం బిజెపి ప్రచార రథం





**నెక్కొండ, ఏప్రిల్ 25 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్రస్తుతం భారతదేశంలో భారతీయ జనతా పార్టీని ప్రతిపక్ష పార్టీలు, కొందరు వ్యక్తులు, కొన్ని సంస్థలు, ఇది ఒక మతతత్వ పార్టీ అంటూ మిగతా మతాలవారని రెచ్చగొడుతున్న దృశ్యాలు, జరుగుతున్న సంఘటనలు, నిత్యం మనం చూస్తూనే ఉన్నాము. ఈ సంఘటనలకు విరుద్ధంగా మానుకోట భారతీయ జనతా పార్టీ పార్లమెంటు సభ్యుడిగా పోటీ చేస్తున్న అజ్మీర సీతారాం నాయక్ ప్రచార రథం ఒక క్రిస్టియన్ మతానికి చెందిన వాహనాన్ని కిరాయి తీసుకుని నడిపిస్తున్న దృశ్యం వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో కనిపించింది. దీంతో ప్రజలందరూ పరి పరి విధాలుగా చర్చించుకుంటున్నారు. ఇది కథ మతసామరస్యానికి నిదర్శనం అంటూ ఎవరండీ భారతీయ జనతా పార్టీని ఉన్నత పార్టీ అన్నది అంటూ చర్చించుకుంటున్న ప్రజలు. మతతత్వ పార్టీ అంటున్నారే ఇక్కడ లేదు కదా వేరే మతాలకు చెందిన వాహనాన్ని కిరాయి తీసుకోవడం మత సామరస్యానికి నిదర్శనం కాదా అంటూ చాలామంది ప్రజలు ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రతిపక్షాలపై దుమ్ము ఎత్తిపోతున్నారు. నెక్కొండ మండలంలో సీతారాం నాయక్ కోసం విస్తృతంగా గ్రామాలలో ప్రచారం నిర్వహిస్తున్న ప్రచార రథం ఓ క్రిస్టియన్ మతానికి చెందిన వ్యక్తిది దానిపై అతను ఏసుక్రీస్తు శ్లోకాలు ముదిరించుకొని ఉన్నాడు .ఆపైన సీతారాం నాయక్ ఫోటో కమలం పువ్వు గుర్తు ఉండడం అందరిని ఆలోచనలో పడేలాగా గురిచేసింది.

## ధ్వజస్తంభ ప్రతిష్ట లో పాల్గొన్న రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి

**శ్రీరంగాపూర్ /వనపర్తి, ఏప్రిల్ 26 (పీపుల్స్ మోటివేషన్):-**



శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని నగరాల ఫస్ట్ సెంటరు ధ్వజస్తంభ ప్రతిష్ట మరియు బొడ్రాళ్ల ప్రతిష్ట కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు గౌరవనీయులు చిన్నారెడ్డి హాజరైనారు వెంట డిసీసీ అధ్యక్షులు మరియు శ్రీరంగాపురం జడ్పిటిసి రాజేంద్రప్రసాద్ యాదవ్ , శ్రీరంగాపురం మండల గౌరవ అధ్యక్షులు ఈశ్వరన్న , పెబ్బేరు మండల పార్టీ అధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి ,పెబ్బేరు టౌన్ అధ్యక్షులు వెంకట రాములు , బునాదిపురం నరేందర్ , రైతు సంఘం అధ్యక్షులు రాముడు , పాత పల్లి రామచంద్రి, శ్రీరంగాపురం కాంగ్రెస్ నాయకులు వార్డ్ మెంబర్ రామచందర్, రామరాజు, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చందు, శివ నారాయణ నరేందర్ రెడ్డి బాలరాజు రాముడు శేఖర్ బహుజన రమేష్ కురుమూర్తి గ్రామ అధ్యక్షుడు అంజి తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా ఆలూరులో వైసీపీ కి షాక్

- హొలగుందలో వైసిపి నాయకుడు మాజీ ఉప సర్పంచ్ అబ్దుల్ సుభాన్ ఆధ్వర్యంలో మైనారిటీ సామాజిక వర్గానికి 100 కుటుంబాలు వైసిపి నుంచి టిడిపిలో చేరిక
- పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కర్నూలు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు, ఆలూరు అసెంబ్లీ టిడిపి అభ్యర్థి వీరభద్రగౌడ్



**కర్నూలు/ఆలూరు, ఏప్రిల్ 26 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూలు జిల్లా ఆలూరు లో వైసీపీకి షాక్ తగిలింది.. హొలగుందలో వైసిపి నాయకుడు, మాజీ ఉప సర్పంచ్ అబ్దుల్ సుబాన్ ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీలకు చెందిన వంద కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరారు.. వీరికి కర్నూలు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి బస్తిపాటి నాగరాజు, ఆలూరు అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి వీరభద్రగౌడ్ లు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.. ఈ సంధర్భంగా ఎంపీ అభ్యర్థి నాగరాజు మాట్లాడుతూ ముస్లిం మైనారిటీల సంక్షేమానికి కృషి చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు..టిడిపి హయాంలో ముస్లిం మైనార్టీలకు రంజాన్ తోఫా, దుల్హన్ పథకం, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలతో పాటు అనేక పథకాలు తీసుకొచ్చి వారి సంక్షేమం కోసం పాటు పడితే .. ఈ వైసీపీ ప్రభుత్వం మాత్రం వారి సంక్షేమాన్ని సంక్షోభంలో నెట్టిందని ఆరోపించారు..ఇక తాను సేవా మార్గాన్ని ఎంచుకునే రాజాకేయల్లోకి వచ్చానని.. తనకు ఒక్కసారి అవకాశం ఇచ్చి ఎంపీ గా గెలిపిస్తే ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.. ఎంపీ గా తనను, ఎమ్మెల్యే వీరభద్రగౌడ్ ను గెలిపిస్తే ఆలూరు ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని నాగరాజు హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో ఆలూరు బిజెపి, జనసేన ఇంచార్జి లు వెంకట రాముడు, వెంకప్పలతో పాటు హొలాగుంద మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



## ఓపెన్ ప్లేస్ లో మద్యం సేవిస్తున్న నలుగురిపై కేసు నమోదు చేసిన ఎస్ ఐ వెంకటేశ్వర్లు



**శ్రీరంగాపూర్ /వనపర్తి, ఏప్రిల్ 26 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని వెంకటాపూర్ రోడ్డు పక్కన ఓపెన్ ప్లేస్ లో మద్యం సేవిస్తున్న నలుగురి వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ వెంకటేశ్వర్లు తెలిపారు వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఎవరైనా ఓపెన్ ఏరియాలో ,పబ్లిక్ ప్రదేశాలలో మద్యం సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడును అని హెచ్చరించడం జరిగింది.

## డాక్టర్. బైరెడ్డి శబరి నామినేషన్ ఆమోదం

**నంద్యాల, ఏప్రిల్ 26 (పీపుల్స్ మోటివేషన్):-**



నంద్యాల లోక్ సభ టీడీపీ అభ్యర్థి డాక్టర్. బైరెడ్డి శబరి నామినేషన్ పత్రాలను నంద్యాల జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి డాక్టర్. కె. శ్రీనివాసులు ఆమోదించారు. శుక్రవారం నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను పరిశీలించారు. దీంతో నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్.బైరెడ్డి శబరి నామినేషన్ పత్రం ఆమోదం కావడంతో బైరెడ్డి అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.

